సూర్య
నేటి దినపత్రిక
సోమవారం18
డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# జాతీయ విద్యా విధానం భారత దేశ సమాజానికి డీఎన్ఏ

### ... భారత ప్రభుత్వ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్





**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**జాతీయ విద్యా విధానం - 2020 భారతీయ సమాజానికి డీఎన్ఏ లాంటిదని భారత ప్రభుత్వ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం నెల్లూరు నగరంలోని కస్తూర్భ కళాక్షేత్రంలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్య కోసం జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం పై రెండు రోజుల జాతీయస్థాయి విద్యా సదస్సు నిర్వహించారు. తొలుత రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎన్సీఈఆర్టీ) డైరెక్టర్ దినేష్ ప్రసాద్ సక్లాని, విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ వెంటారాగా భారత ప్రభుత్వ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును లాంఛనంగా ప్రారంభించారు..అంతకుముందు కళాక్షేత్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మనబడి నాడు నేడు, ప్రధానమంత్రి పోషన్ -జగనన్న గోరుముద్ద, అభ్యాసనాభివృద్ధి కార్యక్రమం, జగనన్న విద్యా కానుక తదితర ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సంజయ్ కుమార్ సందర్శించారు. మన బడి నాడు నేడు స్టాల్ లో ఏర్పాటు చేసిన స్కూల్ బల్లల పై కూర్చుని తమ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భారత ప్రభుత్వ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ సదస్సునుద్దేశించి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా పాఠశాల విద్య కోసం జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం పై జాతీయస్థాయి సదస్సును భాషా ప్రయోక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడయినటువంటి శ్రీ పొట్టి శ్రీరాములు నడయాడిన నెల్లూరులో నిర్వహించడం సంతోషకరమన్నారు. వివిధ రకాల భాషలు, విభిన్న సంస్కృతుల కలబోత అయినటువంటి భారతదేశ సమగ్రత, ఔన్నత్యం ఎంతో గొప్పదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం భారతీయ సమాజానికి డీఎన్ఏ లాంటిదని, రాబోయే 25 సంవత్సరాల్లో అభివృద్ధి చెందిన భారతదేశంగా అవతరించడానికి ఈ విధానం చోదకశక్తి గా పనిచేస్తుందన్నారు. దేశంలో ఒకటో తరగతిలో చేరే ప్రతి వంద మంది పిల్లలకు కేవలం 75 మంది మాత్రమే 10 వ తరగతికి చేరుతున్నారని, 56 మంది మాత్రమే 12 వ తరగతికి చేరుతున్నారన్నారు. ఇటువంటి డ్రాప్ అవుట్ ను అధిగమించి 2030 నాటికి 100% లక్ష్యం సాధించే విధంగా అందరూ కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లో రైటింగ్ స్కిల్స్ పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యకు అత్యంత ప్రాముఖ్యతనిస్తూ నాడు-నేడు పథకం ద్వారా మౌలిక వసతులను కల్పిస్తూ, పాఠశాలల రూపురేఖలు మార్చడంపై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా టెక్నాలజీ ఉపయోగించి విద్యార్థులకు నూతన పద్ధతుల్లో బోధన, ట్యాబ్ ల వినియోగం, డిజిటల్ ప్లాట్ ఫాం ఉపయోగించుట వంటి విప్లవాత్మక మార్పులను తీసుకురావడమే గాక, ఐ ఐ యం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వటం గొప్ప విషయమన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ప్రతి ఉపాధ్యాయుడు నాయకుడేనని ప్రస్తుతించారు. పాఠశాలలకు హాజరుకాని పిల్లలను కనుక్కుని వారిని తిరిగి పాఠశాలలకు పంపించే యంత్రాంగం గ్రామ స్థాయిలో ఉండటం గొప్ప విషయమన్నారు. దేశంలో మిగతా రాష్ట్రాల్లో 40% పిల్లలు ఇప్పటికి పాఠశాలల్లో కింద కూర్చునే విద్యాభ్యాసం చేస్తున్నారన్నారు. టెక్నాలజీ సహాయంతో విద్యార్థి విద్యా వికాసానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి తన అభినందనలన్నారు.జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎన్సీఈఆర్టీ) డైరెక్టర్ దినేష్ ప్రసాద్ సక్లాని మాట్లాడుతూ ప్రాంతీయ విద్యా సంస్థ కేంద్రం నెల్లూరులో ఏర్పాటు చేసిన తరుణంలో చారిత్రక విద్యా సదస్సుకు నెల్లూరు వేదిక అవడం సంతోషకరమన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచే విధంగా, విశ్వవ్యాప్తంగా రాణించేందుకు పాఠశాల దశలోనే సామర్థ్య నిర్మాణ%శీ% రూపొందించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విద్యార్థి సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పాఠ్యపుస్తకాలు తయారు చేస్తున్నామన్నారు.రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ రాష్ట్రంలో

మిగతా 2లో

### సినిమా తరహాలో "రుస్తుం"లో

# సహజ వనరుల దోపిడీ..

**-చిమ్మ చీకట్లో దోమల మధ్య సోమిరెడ్డి సత్యాగ్రహ దీక్ష చేస్తున్న అధికారుల్లో చలనం లేదు..**

**-ఈ ప్రభుత్వం ఇక రెండు నెలలే ఉంటుంది...అధికారులారా!**

**-మీరు కోర్టు ధిక్కరణ కేసులు ఎదురుకోక తప్పదు..**

**-రెండోరోజు కి చేరిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సత్యాగ్రహ దీక్ష.**

**-ఇంత జరుగుతున్న ఇప్పటి వరకు ఏ అధికారి స్పందించకపోవడం శోచనీయం..**



**పొదలకూరు మేజర్ న్యూస్..**నెల్లూరు జిల్లాలో సిలికా ,క్వార్ట్జ లాంటి సహజ వనరులను సినిమా తరహాలో, అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకుంటున్నారని సర్వేపల్లి నియోజకవర్గంలో పొదలకూరు మండలం తాటిపర్తి గ్రామంలోని రుస్తుం మైకా మైన్ లో సోమిరెడ్డి చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ మంత్రుల ,ఎమ్మెల్యేల అరాచకాలు పరాకాష్టకు చేరుకున్నయన్నారు . కోట్ల రూపాయల సహజ వనరులను కొల్లగొడుతున్నారన్నారు. సాక్షాత్తు వైసీపీ అధినేత యే ఇసుక వ్యాపారం చేస్తుండం సిగ్గుచేటన్నారు. జిల్లాలోని రోడ్లు అన్ని ధ్వంసం అవుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వం రెండు నెలలు మాత్రమే అధికారంలో ఉంటుందని తర్వాత తాము అధికారంలోకి రాగానే సహజ సంపదలు కొల్లగొట్టిన వైసీపీ గూండాలు, వారికి సహకరించిన అధికారులను ఎట్టి పరిస్థితుల్లో వదలబోమన్నారు. ఆర్.ఆర్ యాక్ట్ ద్వారా స్మగ్లర్లు దోచిన సంపదను కక్కిస్తామన్నారు. అధికారులు కోర్టు ధిక్కరణ కేసుల నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు మంత్రి కాకానిని తాను ఒక్కటే అడుగుతున్నానని అయ్యాకాకాని నీ సొంత మండలంలో నీ అడ్డాలో ఇంత జరుగుతున్న తమరు ఎందుకు

మిగతా 2లో

### 25 కోట్లు ఖర్చు..... మత్స్యకారులకు

# వరంగా ఫిషింగ్ జెట్టి.

**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహకారంతో నిర్మాణ పనులు.**

**శంకుస్థాపన నిర్వహించిన రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.**

**ఘన స్వాగతం పలికిన స్థానిక సర్పంచ్ భక్తాని కనకయ్య.**



2లో

# సినిమా తరహాలో "రుస్తుం"లో సహాజ వనరుల దోపిడీ..



అడ్డుకోరో చెప్పాలన్నారు ఇందులో మతల బెంటో తమకు తెలియాలన్నారు .చిమ్మ చీకట్లో దోమల మధ్య మాజీ మంత్రి సోమిరెడ్డి సత్యాగ్రహ దీక్ష చేయడం అధికారులు స్పందించకపోవడం ఈ ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. రాబోవు రోజుల్లో సిలికా,క్వార్ట్జ్, ఇసుక దోపిడి పై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఇతరుల మైన్ లోకి అక్రమంగా ప్రవేశించి , కోర్టు ఆర్డర్స్ ఇచ్చినా, లెక్కచేయకుండా కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నారన్నారు. ఈయన సంఘీభావంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం మద్దతు పలికారు. సీఎం దగ్గర నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ మైన్ లో భాగాలున్నాయన్నారు. రెండు నెలల తర్వాత టిడిపి- జనసేన ప్రభుత్వం వస్తుందని వీరి అక్రమాలపై చర్యలు తీసుకోవడం ఖాయమని హెచ్చరించారు.

# శిధిలభవనాల్లో కార్యాలయాలు





### నిలిచిపోయిన నూతనభవనాలపనులు

### -దశాబ్ధందాటినా మోక్షంలేని భవనాలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో ఎందరెంతగా అరిచిగీపెట్టినా, పలుకార్యాలయాలు శిధిలభవనాల్లో కాలంగడుపుతున్నా దశాబ్దాలతరబడి నూతన భవనాల నిర్మాణపనులకు మోక్షం లభించడంలేదు. ఆత్మకూరులో వివిద ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణం పూర్తయ్యేనా, కార్యాలయాలు శిధిలభవనాలకు పరిమితమేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన సబ్‌ట్రెజరీ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించడంతో వారికి శిధిలభవనబెడద తప్పింది. అయితే అంతకన్నా కొన్నేళ్ళ ముందుగా ప్రారంభమైన ఆర్డీవో, తహశిల్దారు కార్యాలయాల భవనాల నిర్మాణాలు మాత్రం పూర్తికాలేదు. ఆకాశం మేఘావృతమైతే పలు కార్యాలయాల శిధిలావస్థతో ఆయా అధికారులు, ఉద్యోగులు ఆందోళనచెందే పరిస్థితి ఏర్పడుతోంది. ఇటీవల వర్షం కురుస్తుండడంతో ఈకార్యాలయాల్లో వర్షం కురుస్తుందేమో, రికార్డులు తడిసిపోతాయేమో, కప్పులు కూలే పరిస్థితి ఏర్పడుతుందేమో అంటూ వారంతా బిక్కబిక్కుమంటూ కాలంగడుపుతున్నారు. ఆత్మకూరులో ఎంతగా ప్రజలు అరిచిగీపెట్టినా పలు ప్రభుత్వ కార్యాలయాలు శిధిలభవనాలకే పరిమితమై అధికారులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతుండడంతోపాటు విలువైన రికార్డులను భద్రం చేయడంలో ఆందోళనకు గురవుతున్నారు. ఒకటికాదు, రెండుకాదు దశాబ్దాలతరబడి ఈకార్యాలయాల పట్ల ఉన్నతాధికారులు, పాలకులు అంతులేని నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కొత్త భవనాలు నిర్మాణపనులు ప్రారంభించినా పూర్తికాకుండా ఏళ్ళతరబడి తీవ్ర జాప్యం జరుగుతున్నా తగిన చర్యలు కానరావడం లేదు. ప్రాధాన్యతాంశాలను విస్మరిస్తున్నారన్న విమర్శలు అధికంగా ఉన్నాయి. ఆకాశం మేఘావృతమైతే ఆత్మకూరు మండల రెవిన్యూకార్యాలయ సిబ్బందికి ఇబ్బందిగా మారుతుంది. నాలుగు చినుకులు పడినా భవనంలోపలికి ఉరుస్తుందని, రికార్డులు తడిసిపోతాయని వారికి అంతులేని బెంగగా ఉంటుంది. బ్రిటిష్ హాయంలో నిర్మించిన భవనంలో గతంలో నియోజకవర్గ స్థాయి తహశిల్దారు కార్యాలయం ఏర్పాటు చేసి కొనసాగించారు. అనంతరం మండల రెవిన్యూ కార్యాలయంగా కొనసాగుతుంది. దాదాపు నాలుగైదు దశాబ్దాలుగా ఈ కార్యాలయం కొనసాగుతుండగా అనేక రికార్డులు నాటినుండి నిలువ ఉన్నాయ. ఎక్కువ కాలంగా ఉన్న ఆ రికార్డులు ఏమాత్రం తడిస్తే పనికిరావు. స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలు శిధిలావస్థలో ఉండగా ఆర్డీవో కార్యాలయం అరాకొరా వసతులతో మండల పరిషత్ పాత కార్యాలయ భవనంలో కొనసాగుతోంది. ఈ భవనాల పైభాగంగా అప్పట్లో కళ్ళికోట పెంకులతో నిర్మించారు. సిమెంటుకు బదులు ఇసుక,సున్నం,బెల్లంతో తయారుచేసిన మాల్‌తో శ్లాబ్‌ను నిర్మించారు. నాటి నాణ్యత భేష్ కాబట్టే ఇంతకాలంగా ఈ భవనాలు పధిలంగా ఉన్నాయి. అయితే పైభాగం దెబ్బతిని వర్షం కురిస్తే లోపలే నీరు పడి రికార్డులు తడిసిముద్దయ్యే పరిస్థితిగా ఉంది. ఈప్రాంగణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్‌ట్రెజరీ కార్యాలయం కూడా ఇదే పరిస్థితిలో ఉంటూ ఏమాత్రం నాలుగు చినుకులు పడినా రికార్డులు తడిసే పరిస్థితి నెలకొనగా సబ్‌ట్రెజరీ కార్యాలయం మాత్రం నూతనభవనంలోకి మారింది. తహశిల్దారు కార్యాలయానికి వర్షం చినుకులు లోపల పడకుండేలా కొంతలోకొంత జాగ్రత్తగా పాలిథిన్ పట్టలతో కప్పుతంటారు. సాక్షాత్తు అత్యంత ప్రాధాన్యత కలిగిన, రికార్డులు అత్యంత విలువకలిగిని ఉన్నటువంటి ప్రభుత్వ మండల రెవిన్యూ కార్యాలయం ఈదుస్థితిలో ఉందంటే పాలకులు ఎంతగా నిర్లక్ష్యం చేస్తున్నారో అంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఇదే ప్రాంగణంలో తహశిల్దారు కార్యాలయ, ఆర్డీవో, కార్యాలయాల భవననిర్మాణ పనులు ప్రారంభించి ఐదేళ్ళు అయినా ఇప్పటికీ పూర్తికాలేదు. ఒక ప్రభుత్వ కార్యాలయ భవనాలు అత్యంత ఇబ్బందికరంగా ఉండగా నూతన భవనాలకు నిధులిచ్చిన ప్రభుత్వాలు సకాలంలో పనులు పూర్తిచేయించేందుకు చర్యలు తీసుకొనకపోతుండడం గమనార్హం. ఏళ్ళతరబడి పనులు జరుగుతూనే ఉన్నాయి. కార్యాలయాలు అరాకొరా వసతుల భవనాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. దపాకొక కారణాలు చెబుతున్నా నిధులు మంజూరు చేశాక నాలుగైదేళ్ళుగా పనులు పూర్తికాకున్నా ఉన్నతాధికారులు, పాలకులు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవడం లేదని, అర్ధాంతరంగా పనులు నిలిచిపూఓయిన భవనాలు కూడా దెబ్బతినాల్సిందేనా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## జాతీయ విద్యా విధానం భారత దేశ సమాజానికి డీఎన్ఏ

పాఠశాల విద్యలో తీసుకువచ్చిన మార్పులు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. 13 వేల కోట్ల రూపాయల ఖర్చుతో రాష్ట్రంలోని 45 వేల పాఠశాలలను ఆధునీకరించామన్నారు. 6 వేల ఉన్నత పాఠశాలల తరగతి గదులను డిజిటల్ ప్లాట్ఫారంలోకి మార్చామన్నారు. ఆధునిక టెక్నాలజీ అయినటువంటి కృత్రిమ మేధ పద్ధతులను విరివిగా ఉపయోగిస్తున్నామన్నారు. నూతన బోధన పద్దతిని ఇమిడ్చిన ట్యాబ్ లను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందిస్తున్నామన్నారు. డ్యూలింగో యాప్ ద్వారా విదేశీ భాషలు కునే నేర్చుకునే అవకాశం ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీలను స్కూల్ కాంప్లెక్స్ లతో అనుసంధానం చేసి ప్రతి విద్యార్థిని చేయిపట్టి నడిపిస్తూ, భవిష్యత్ టెక్నాలజీలను విద్యార్థి దశలోనే అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ద్విభాషా పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని, టోఫెల్ పరీక్ష ఒక సబ్జెక్ట్ గా చేరుస్తున్నామన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా బడికి హాజరుకాని పిల్లలను గుర్తించి, తిరిగి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాల విద్యార్థులకు ఐ బి కరిక్యులంను 2025 జూన్ నుండి అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన విద్యా విధానం అమలు ద్వారా ఆంధ్రప్రదేశ్ విజన్ ను ఆవిష్కరించుటకు కృషి చేస్తున్నామన్నారు.చివరగా పాఠశాల భద్రత, కేరెర్ గైడెన్స్ గురించి తెలియజేసే జ్ఞాన జ్యోతి, జ్ఞాన ప్రకాష్ పుస్తకాలను ఆవిష్కరించారు. భారత ప్రభుత్వ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ ను దుశ్శాలువ తో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.జిల్లా జాయింట్ కలెక్టర్ కుర్మానాధ్, నెల్లూరు మున్సిపల్ కమీషనర్ వికాస్ మార్మత్, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, నెల్లూరు ప్రాంతీయ విద్యా కేంద్రం డైరెక్టర్ శ్రీకాంత్, రాష్ట్ర నలుమూలల నుండి జిల్లా విద్యాశాఖ అధికారులు, ఆర్జెడీలు, డైట్ కళాశాల ప్రిన్సిపాల్స్, జిల్లాలోని ఎంఈఓలు, హెచ్ఎంలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

### 25 కోట్లు ఖర్చు.....

### మత్స్యకారులకు వరంగా ఫిషింగ్ జెట్టి.

**ముత్తుకూరు ,డిసెంబర్ 17 (మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు ఆ మాటను నెరవేరుస్తూ మండలంలోని మత్స్యకారులకు నేలటూరు సముద్ర తీర ప్రాంతాన మినీ ఫిషింగ్ జెట్టి నిర్మాణ పనులు జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సముద్ర తీర ప్రాంతం వెంబడి శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ భక్తాని కనకయ్య నేతృత్వం వహించారు. అదాని కృష్ణపట్నం పోర్టు నిర్వహిస్తున్న ఈ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లు మంజూరు చేసింది. నిర్మాణ రంగంలో అనుభవం కలిగిన సంస్థకు రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర మంత్రి కాకాణి పర్యవేక్షణలో ఈ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే సముద్రం ఒడ్డు వెంబడి రోడ్డు నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. శంకుస్థాపన కార్యక్రమానికి చేసిన మంత్రికి మండలంలోని మత్స్యకార గ్రామాలు ఘన స్వాగతం పలికినాయి. మండల వైకాపా అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి , ఎంపీపీ సుగుణ, స్థానిక ఎంపిటిసి సభ్యులు, అధికార పార్టీ సీనియర్ నాయకులు సీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి , కోటారెడ్డి ,యువజన విభాగం నేత సీపారెడ్డి జానకిరామరెడ్డి, మత్స్య శాఖ జెడి నాగేశ్వరరావు, గ్రామ సచివాలయం డిడిఓ తులసి, వైకాపా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గతంలో పరిపాలించిన కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమం గురించి పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. 3400 మంది మత్స్యకారులు ఫిషింగ్ జెట్టీ ద్వారా ఉపాధి పొందుతారని మంత్రి పేర్కొన్నారు. 576 పడవలు జెట్టిల వద్ద ఉంటాయనిమంత్రి కాకాణి అన్నారు. అదాని పోర్టు అథారిటీకి నిర్మాణ పనులు కేటాయించామని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేసే నాయకుడిగా ఉన్నారని టిడిపి నాయకులు లాగా సంక్షేమాన్ని విస్మరించే నాయకుడు కాదని మంత్రి పేర్కొన్నారు. వచ్చే సంవత్సరం మార్చి నెల నాటికి నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోని మత్స్యకారులకు మేలు జరిగిందని మంత్రి కాకాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోర్టు అధికారులు జిజే రావు, గణేష్ శర్మ, వేణుగోపాల్, గ్రామస్తులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం18 డిసెంబర్2023

## వైభవంగా ధనుర్మాస పూజలు.



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో ధనుర్మాసం సందర్భంగా విశేష పూజలు అంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. స్వామివారికి బిందెతీర్థం, ప్రభాత కాలార్చన, విశేష సాలగ్రామ అభిషేకములు, స్వామివారికి అష్టోత్తర శతనామార్చనలు అనంతరం మంత్రపుష్పంతో పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతాచార్యులు ప్రారంభించారు. పూజా కార్యక్రమాలకు తొలిరోజు ఉభయకర్తలుగా వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దీవి అనంతాచార్యులు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి జనవరి 14వ తేదీ భోగి పండుగ వరకు ధనుర్మాసం విశేషంగా అర్చనలు జరుగుతాయని, విష్ణుమూర్తికి పరమ పవిత్రంగా భావించే ధనుర్మాసంలో స్వామివారిని దర్శించుకున్నా, అర్చనలు జరిపించుకున్నా, స్వామివారి కరుణాకటాక్షవీక్షణాలు పొందుతారని, ఎవరైనా ఆసక్తి కలిగిన వారు వారి గోత్ర,నామాలను ఆలయ అర్చకులకు తెలియజేసిన ఎడల ఈ మాసం రోజులు వారి గోత్రనామాలతో ఉచితంగా పూజాధికాలు జరుపుతామని తెలిపారు.

### ఘనంగా యునైటెడ్ ఫ్రీ క్రిస్టమస్ వేడుకలు నేడు



**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో వింజమూరులోని ఎస్వీ కన్వెన్షన్ హాల్ లో సోమవారం ఉదయం 10 గంటలకు యునైటెడ్ ఫ్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహింపబడతాయని ప్రధానమంత్రి 15 సంవత్సరాల అమలు కమిటీ జిల్లా సభ్యులు డాక్టర్ కలివేల ఎలీషా కుమార్ ఎస్సీ ఎస్టీ బీసీ సేవా సమితి చైర్మన్ కాకి శ్రీనివాసులు తెలిపారు ఆదివారం వింజమూరులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆయన తనయుడు మేకపాటి అభినయరెడ్డిల సహకారంతో యునైటెడ్ ఫ్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమైనట్లు వారు తెలిపారు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుండి పాస్టర్లు ఫాదర్లు అన్ని క్రైస్తవ శాఖల సభ్యులు అందరూ విశ్వాసులు ఏకమై ఎంతో ఘనంగా ఈ వేడుకలు నిర్ణయిస్తామని తెలిపారు గతంలో ఎక్కడో జిల్లా కేంద్రాలలో ఫ్రీ క్రిస్టమస్ వేడుకలను జరుపుకుంటారని అలా కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా అందరు క్రైస్తవ సోదరులతో కలిసి యేసుక్రీస్తు జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు వేడుకలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి డాక్టర్ డి ప్రకాశం ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు ఇలాంటి వేడుకలను అందరి సమక్షంలో కలిపి జరుపుకోవడం శుభదాయకమన్నారు ఇప్పుడే కాకుండా ప్రతి ఏడాది ఘనంగా యునైటెడ్ ఫ్రీ క్రిస్టమస్ వేడుకలు జరుపుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు కావున ఈ వేడుకలకు నియోజకవర్గంలోని అన్ని మండలాల పాస్టర్లు ఫాదర్లు విశ్వాసులు శాఖపరమైన భేదాలు లేకుండా అన్ని శాఖల సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# భూమి మీద అత్యున్నత ఆత్మజ్ఞానమేవిజ్ఞానం



**వింజమూరు మేజర్ న్యూస్** భూమి మీద ప్రస్తుతం అత్యున్నతమైన ఆధ్యాత్మిక జ్ఞానమే విజ్ఞానమని అలమనేరు సీనియర్ పిరమిడ్ మాస్టర్ రామనాథం తెలిపారు వింజమూరు లోని శ్రీ వేద వ్యాసా వశిష్ట పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రము నందు ఆదివారం - ఆత్మ జ్ఞానం కార్యక్రమంలో ఆయన పాల్గొని అద్భుతమైన సేథ్ విజ్ఞానం అందించారు .బాహ్యంగా మనకు కనిపిస్తున్నది నీటి బిందువు అని ,మన అంతరంగ ప్రపంచంలో ఉండే జ్ఞానం కొన్ని కోట్ల పసిఫిక్ మహాసముద్రాలతో సమానమని ,దీనిని అవగాహన చేసుకోవాలంటే క్వాలిటితో కూడిన ధ్యాన సాధన అవసరమని చెప్పారు. మన "వాస్తవాన్ని మనమే సృష్టించుకుంటున్నామని" మనకు సమస్యలు అంటూ ఏవీ లేవని ,మనకు ఎదురయ్యేటివన్నీ సవాళ్లేనని, ప్రతి సవాలుని ధైర్యంగా, విశ్వాసంగా ఎదుర్కోవాలని అప్పుడే మన ఆత్మ బాగా ఎదుగుతుందని, మన ఆత్మ యొక్క శక్తి అనంతమని అనూహ్యమైనదని ,ఈ ఆత్మ ద్వారా సాధించలేనిదటూ ఏది లేదని, ప్రతి ఒక్కరూ ఆత్మ శక్తిని పెంపొందించుకోవాలని దీనికి ధ్యానము, పిరమిడ్ శక్తి శాకాహారము చక్కగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు . మనము ఎప్పుడూ వర్తమానంలోనే ఉండాలని "వర్తమానమే బహుమానమని" కానీ దురదృష్టవశాత్తు, మనము గతంలో గాని, భవిష్యత్తులో గాని ఉంటున్నామని ,గతం తలుచుకుంటే బాధలు గుర్తుకొస్తాయని ,భవిష్యత్తు తలుచుకుంటే భయం వస్తుందని ,కాబట్టి ఎప్పుడూ వర్తమానంలో ఉండాలంటే దీనికి ధ్యానమే సరైన పరిష్కారమని చెప్పారు..మనము మన అంతరంగ ప్రపంచానికి దాసోహమైనచో ,మనకు కావలసినవి అన్నియు విశ్వం ద్వారా సమకూరుతాయని అయితే దీనికి అత్యంత విశ్వాసము అవసరమని, ఈ విశ్వాసము ధ్యాన సాధన ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఆరోగ్యము, ఆనందము, ప్రశాంతత, ఐశ్వర్యము , బంధుత్వాలు, సంబంధాలు, అన్ని రకాల సిరిసంపదలు అంతరంగ ప్రపంచం ద్వారా సృష్టించబడతాయని ,అయితే మన యొక్క ఆత్మ శక్తిని పెంపొందించుకోవాలని, ఈ భూమి మీద ప్రతి ఒక్కరికి అనంతమైన శక్తులు ఉన్నాయని ,అందరూ దైవ స్వరూపులేనని అయితే ఆత్మ స్వరూపులేనని తెలుసుకోని వారు చాలామంది ఉన్నారని, ధ్యాన సాధన ద్వారా మాత్రమే మనము దేవుళ్ళమనే జ్ఞానం వస్తుందని చెప్పారు. ఈనెల 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని మహేశ్వర మహా పిరమిడ్ నందు పత్రీజీ ధ్యాన మహాయాగం ఉత్సవాలకు, అందరూ హాజరు కావాలని 11 రోజులపాటు ఉచిత భోజనం మరియు వసతి లక్షలాదిమందికి కల్పిస్తున్నట్లు, అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఇందులో ఉంటాయని ,దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. హాజరైన ధ్యానులందరికీ అంజయ్య మాస్టర్ చక్కటి ధ్యాన ప్రసాదం అందించారు. మాస్టర్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుల్లత, హేమలత ,ఉమా ,రాజేశ్వరి, సుప్రజ, స్వరాజ్యం ,కృష్ణవేణి, పద్మ ,శాంతమ్మ ,అంకమ్మ, తిరుపతిరావు, హజరత్, మహేశ్వర ,కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి ,చిన్న ,ఆచారి, శ్రీనివాస్ ఇంకా 60 మంది ధ్యానులు పాల్గొన్నారు.

# ఘనంగా గాయత్రి మహా యజ్ఞం.



**నెల్లూరు మేజర్ న్యూస్:** రాష్ట్రీయ జాగరణ శృంఖలఆధ్వర్యంలో నెల్లూరు వి.ఆర్ కళాశాల మైదానంలో 51 కుండీల గాయత్రీ మహా యజ్ఞం ఆదివారం జరిగింది. ఇందులో నగర మేయర్స్రవంతి,జయవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి మాట్లాడుతూ నెల్లూరు నగర ప్రజలు సుబిక్షాంగా ఉండాలని గాయత్రి పరివార్ వారి అద్వర్యం లో తోట లక్ష్మిభవాని నిర్వహిస్తున్న ఈ యజ్ఞం లో సుమారు రెండున్నర వేల కుటుంబాల భక్తులు మహాయజ్ఞంలో పాల్గొని గాయత్రీ దేవీ కరుణా కటాక్షాలను పొందారని తెలిపారు. మహా యజ్ఞం ఫలితంగా నగర ప్రజల కష్టాలు తొలగిపోయి, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. గాయత్రీ దేవీ ఆశీర్వదాలతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మరింత ప్రజా రంజక పరిపాలన అందించాలని, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, నెల్లూరు రురల్ ప్రజలకు మరింత సేవ చేసే శక్తీ సామర్థ్యాలు వారికీ ఆ దేవి ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# అమ్మ దయతో 2024లో టీడీపీ విజయధుంధుభి





**- నెల్లూరు వీఆర్సీ ప్రాంగణంలో జరుగుతున్న గాయత్రి మహాయజ్ఞంలో పాల్గొన్న మాజీ మంత్రి నారాయణ**

**- ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు.**

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు వీఆర్సీ కళాశాల ప్రాంగణంలో రాష్ట్రీయ జాగరణ శృంఖల ముంబాయి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాయత్రి మహాయజ్ఞంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. రాష్ట్రీయ జాగరణ శృంఖల ముంబయి వారి ఆధ్వర్యంలో 51 కుండీల గాయత్రీ మహా యజ్ఞాన్ని తోట భవాని ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా సుమారు రెండు వేల మంది పైబడి యజ్ఞపూజలకు హాజరయ్యారు. యజ్ఞ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి పొంగూరు నారాయణకు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ గాయత్రిదేవి దయ వల్ల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గాయత్రీదేవి కృపాకటాక్షంతో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయబోతోందని చెప్పారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ,టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సెయింట్ మేరిస్ స్కూల్లో టాలెంట్ టెస్ట్



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు లోని సెయింట్ మేరీస్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో కృష్ణ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ పర్వత్ రెడ్డి రానా ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు మొమెంటు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులకు పదో తరగతి పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రానా ప్రమోద్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ ప్రైవేట్ ఉపాధ్యా సంఘ అధ్యక్షుడు వంటేరు మల్లికార్జున, ముష్రాజబిల్, రింసాలకు మొమెంటో ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# గండ్లవేడులో వికసిత్భారత్ సంకల్పయాత్ర



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు మండలం గండ్లవేడులో శనివారం ఎంపిడివో పి.ఐజాక్ప్రవీణ్ ఆధ్వర్యంలో సచివాలయ స్థాయి వికసిత్భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఎవరెవరు లబ్ధిపొందారు, ఇంకా ఎవరైనా అర్హులున్నారా అని వారు తెలుసుకున్నారు. తొలుత ప్రధానమంత్రి సందేశాన్ని మండలపరిషత్ పాలనాధికారి కె.శ్రీనివాసరావు చదివి విన్పించారు. అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఆయుష్మాన్భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఉజ్వలయోజన పథకం ద్వారా ముగ్గురికి వంటగ్యాస్కనెక్షన్లు ఈసందర్భంగా పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్రమోడీ సందేశాన్ని ఎల్యిడి స్క్రీన్ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమ లక్ష్యం గురించి ఎండివో ఐజాక్ప్రవీణ్ వివరించారు. పలువర్గాల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గురించి ఆయన వివరించారు. బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, పి.సురేంద్రరెడ్డి, కాకు విజయలక్ష్మి, బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డిలు ప్రసంగించారు. కేంద్రప్రభుత్వం మన రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం, గ్రామీణాభివృద్ధి కోసం, రైతులు,మహిళలు, చిన్నారులు తదితర వర్గాల వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ప్రజలంతా గమనించాలని, ఆయా పథకాల ద్వారా అర్హులైనవారంతా లబ్ధిపొందాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఉపమండలాధ్యక్షురాలు కంభంశెట్టి ప్రమీల, పడకండ్ల సర్పంచ్ మాముడూరు నరశింహులు, మండల విస్తరణాధికారిణి టి.ఉషారాణి, మండల వ్యవసాయాధికారి కె.కిషోర్బాబు, ఆర్డబ్ల్యుఎస్ ఏయి నయోమి, వైకెపి ఏపిఎం వెంకమ్మ, ఎన్ఆర్యిజిఏస్ ఇ.సి జానకి, మహిమలూరు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అనూషా, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా పెన్షనర్స్ డే



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** ఆత్మకూరు అనంతసాగరం ఏఎస్పేట మర్రిపాడు మండలాల ప్రాంతీయ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ను ఆదివారం ఘనంగా ఆత్మకూరు పట్టణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆత్మకూరు ఏటిఓ హాజరయ్యారు. విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘంలోని సుమారు పదిమందికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈరోజు విశ్రాంత ఉద్యోగులు ప్రశాంత జీవనం సాగిస్తున్నారంటే శ్రీ డిఎస్ నకారా కృషి ఫలితమేనని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విధానాలు పెన్షన్ ఇవ్వడం ఎందుకు పెన్షన్ ఇచ్చే విషయంలో సమూలమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని కొంతమంది మేధావులు కూడా విశ్రాంతి ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల సరైన అవగాహన లేకుండా అసంధర్భంగా మాట్లాడుతున్నారని ఉద్యోగ సంఘ నాయకులు చెప్పారు. 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ విధులను నిర్విరామంగా నిర్వర్తించి జీవిత చివరి సమయాలలో ఒకరి మీద ఆధారపడకుండా జీవించేందుకు ఉండవలసిన పెన్షన్ ఇదేదో ప్రభుత్వాల ఉచితంగా ఇచ్చే భిక్షగా అభిప్రాయ పడటం సరికాదని పలువురు విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కార్పోరేట్ శక్తులకు ఇస్తున్నారు 30 సంవత్సరాలకు పైగా ప్రజలకు ప్రభుత్వానికి సేవలు చేసిన వృద్ధాప్య దశలో బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన ప్రభుత్వాలు పెన్షన్ విషయాన్ని ఎన్నికల అజెండాగా మార్చడం దురదృష్టకరమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

సుప్రీం కోర్టు కూడా పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగుల హక్కు అని పేర్కొన్నదని ఈ సందర్భంగా వారు తెలిపారు. సుమారు 70 మంది రిటైర్డ్ ఉద్యోగులు ఉపాధ్యాయులు హాజరై ఈరోజు డిఎస్ నకారా గారు సుప్రీంకోర్టులో పోరాడి సాధించిన పెన్షన్ రోజునే పెన్షన్ డే గా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తున్నదని ఆత్మకూరు రిటైర్డ్ ఉద్యోగుల ఉపాధ్యాయుల సంఘం నాయకులు రామ్మూర్తి, మణి ప్రసాద్, సుధాకర్ రావు, రమణయ్య తెలియజేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ టీచర్ ట్రైనింగ్ లెక్చరర్ వి. వి. రమణారెడ్డి ఉపన్యాసించారు. ఈ కార్యక్రమాన్ని రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు అన్నం నారయ్య, చాంద్ భాషా, సాదిక్ హుస్సేన్, లక్కు కృష్ణ ప్రసాద్ తదితరులు నిర్వహించారు.

# పేద ప్రజల అభివృద్ధి కోసమే మోడీ నిరంతరం కృషి
## - బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ మల్లిఖార్జున రెడ్డి



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం ఆరవీడు మరియు కరటంపాడు గ్రామాలలో సర్పంచ్ లు సూరం ప్రసాద్ రెడ్డి, పూనుగుంట సరస్వతి ల అధ్యక్షతన ఎంపీడీవో పి. ఐజాక్ ప్రవీణ్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ మల్లిఖార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధ్భంగా మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూలి రాబోయే రోజుల్లో భారతదేశాన్ని అన్ని రంగాల్లో పటిష్టమైన దేశంగా తయారు చేయడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, దేశ ప్రజలందరికి భరోసాను కల్పిస్తూ దేశంలో ఉన్న పేదల ముఖంలో చిరునవ్వులు చూడాలని ఉద్దేశంతో కేంద్రం అనేక పథకాలు తీసుకొస్తుందని ఆ పథకాలన్నీ పేద ప్రజలకు అర్హులైన వారందరికీ అందించడం కోసం ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం పేద ప్రజల కోసం నిరంతర శ్రమిస్తున్నారని మనమందరం మద్దతుగా ఉండాలని మరోసారి ఆశీర్వదించాలని కోరారు . ఆత్మకూరు నియోజకవర్గ బి జె పి కో - కన్వీనర్ నరసింహా నాయుడు, బిజెపి ఆత్మకూరు రూరల్ మండల అధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్ రెడ్డి, బిజెపి నాయకులు సుమంత్ రెడ్డి, మరియు పలు శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మగా ఆర్అండ్బి అతిథిగృహం
### మూతపడిఉన్న పిఆర్ అతిథిగృహం

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఏదేని భవనాల నిర్మాణాలు ప్రారంభిస్తే వాటిని పూర్తిచేయడంలో తీవ్ర జాప్యం, నిర్మించిన వాటిని సక్రమంగా వినియోగించకపోవడం పరిపాటిగా మారింది. అందుకు నిదర్శనంగా నిలువెత్తు సాక్ష్యంగా ఆత్మకూరుపట్టణంలోని సోమశిల మార్గంలో చెరువుకట్ట వద్ద ఆర్అండ్బి శాఖకు చెందిన అతిథిగృహం నిర్మాణం ఒకటికాదు,రెండుకాదు 10సంవత్సరాలుగా దిష్టిబొమ్మలా దర్శనమిస్తోంది. ఆత్మకూరులో పంచాయతీరాజ్ అతిథిగృహం మండలపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉందని, ఆర్అండ్బి అతిథిగృహం నెల్లూరుపాళెంలో ఉందని, అందువలన ఒక అతిథిగృహం అవసరమని 2011లో అప్పటి రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి భావించారు. వెంటనే 50లక్షల రూపాయలు మంజూరు చేయించారు. 2012లో టెండరు ప్రక్రియ పూర్తిచేసి 2013లో పనులు ప్రారంభించారు. శ్లాబ్లెవల్కు నిధులు పూర్తయ్యాయంటూ పనులు నిలిచిపోయాయి. ఏళ్ళు గడుస్తుండగా ప్రభుత్వం 30లక్షల రూపాయలు మంజూరు చేశారు. దాంతో మళ్ళీ కొంతమేరకు పనులు చేసి వదిలేశారు. కాగా మండలపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పంచాయతీరాజ్ అతిథిగృహం రెండేళ్ళుగా మూతపడి ఉంది. గతంలో బాగా వినియోగంలో ఉండేది. విద్యుత్బకాయిలు లక్షలరూపాయల్లో పేరుకుపోయి చెల్లించనందున సరఫరా నిలిచిపోవడంతో ఈ అతిథి గృహం మూతపడిందని, బకాయిలు చెల్లించేందుకు నిధుల కొరతతో తీయలేకున్నామని అధికారులు చెబుతున్నారు. ఆర్అండ్బి భవనానికి రంగులు మాత్రం వేశారు. ఇక పెయింటింగ్, విద్యుత్, ఫర్నిచర్, తదితర పనులకు మళ్ళీ 25లక్షల రూపాయలకు ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపారు.



ఆనిధులు మంజూరైతే ఇప్పటికైనా పనులు వేగవంతం చేస్తే మరో ఏడాదిలోపైనా పూర్తవుతుందని భావిస్తున్నారు. పిఆర్ అతిథిగృహం మూతపడినందున దెబ్బతింటుందని, విద్యుత్ బకాయిలు చెల్లించి మరమ్మత్తులు చేయిస్తే వినియోగంలోకి వస్తుంది. ఆత్మకూరులో ఆర్డీవో,తహశిల్దారు, తదితర కార్యాలయాల భవనాలు 2012లోనే మంజూరై 2014లో పనులు ప్రారంభించినా ఇంకా నేటికీ పూర్తికాలేదు. అయితే ఈభవనాల ప్రారంభోత్సవాలు మాత్రం జరిగిపోయాయి. అదేకోవలో ఉన్న అతిథిగృహాల గురించి అధికారాలు, పాలకులు పూర్తిచేయించి వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

# కింగ్స్ వే జిలాని గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.

## తెలంగాణ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి స్వాగతం పలికిన టీఎంఆర్ గ్రూప్ అధినేత టి మోహన్ రెడ్డి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్రం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదివారం కోటకు విచ్చేసిన సందర్భంగా జలదంకి మధుసూదన్ రెడ్డి,తంబిరెడ్డి మోహన్ రెడ్డి,జలదంకి బాబురెడ్డి లు మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం వారు అనిరుద్ రెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యాదవ నేతలకు ఘన సత్కారం



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )** నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో యాదవ్ యువత కార్యాలయంలో ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అయిన పెరుమాళ్ళ పద్మజా యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి హరిబాబు యాదవ్, నెల్లూరు ఏఎంసి వైస్ చైర్మన్ ఓట్టూరు సుధాకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెరుమళ్ళ పద్మజా యాదవ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ అధ్యక్షులు , ఇన్చార్జి, అభివృద్ధి ప్రదాత ఆదాల ప్రభాకర్ రెడ్డి కృషితో తమకు పదవులు వచ్చాయని తెలిపారు. తమకిచ్చిన పదవికి న్యాయం చేస్తామని తెలిపారు. అలాగే రాష్ట్ర కార్యదర్శి అయినటువంటి బీసీ సెల్ అధ్యక్షుడు హరిబాబు యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ లో ఆదాలను గెలిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో యాదవ యువత రాష్ట్ర అధ్యక్షులు మధుబాబు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పలమల శ్రీహరి యాదవ్, సతీష్ యాదవ్, రాజకుమార్ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## వింజమూరు ఎంపీటీసీ సభ్యురాలికి నాగబాబు అభినందనలు

**వింజమూరు మేజర్ న్యూస్** నెల్లూరులోని రవీంద్రనాథ్ ఠాగూర్ హాలులో జరిగిన ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నియోజకవర్గాల జనసేన టిడిపి పార్టీల సమీక్ష సమావేశంలో ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు జనసేన పార్టీ చెందిన ఎంపీటీసీ సభ్యురాలు సాదం మౌనికను రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నాగబాబు జిల్లాలోని ఏకైక ఎంపీటీసీ సభ్యురాలుగా వింజమూరు నుండి ఎంపిక కావడం ఆనందదాయకమని తెలిపారు మౌనిక భర్త పవన్ కళ్యాణ్ అభిమానిగా ఉంటూ జనసేన పార్టీ ఆవిర్భావం తర్వాత ఎన్ని ఇబ్బందులు అయినా స్థానిక సంస్థల ఎన్నికలలో తన సతీమణిని ఎంపీటీసీ సభ్యురాలుగా నిలబెట్టి ఘన విజయాన్ని సాధించేందుకు తీవ్ర ప్రయత్నం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే వింజమూరు మండలంలో జనసేన పార్టీ బలంగా ఉందనడానికి నిదర్శనం ఇక్కడున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎంపీటీసీ నీ గెలిపించుకోవడంలోనే తెలుస్తుంది అన్నారు ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరూ ఒక సైనికులు పనిచేయాలని తెలిపారు







### జిలాని కుటుంబ సభ్యులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట వైఎస్ఆర్సిపి సీనియర్ కార్యకర్త కింగ్స్ వే జిలాని నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశానికి సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య హాజరయ్యారు. ఆదివారం నాయుడుపేటలోని సాకల కాలనీ సమీపంలో ఏర్పాటుచేసిన గృహప్రవేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అక్కడ ముస్లిం మత పెద్దలతో రాజకీయ విశేషాలను వారితో చర్చించారు . కింగ్స్ వే జిలాని దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వీర అభిమాని నాయుడుపేట పట్టణంలో ప్రతి వ్యక్తికి పరిచయం ఉన్న మంచి వ్యక్తి టైలరింగ్ యూనియన్ అధ్యక్షుడిగా ఆయన కొనసాగుతున్నాడు. కొంతకాలం తెలుగుదేశం లో శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి అనుచరుడుగా ఉన్న జిలాని. వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత ఆయన పేద ప్రజలకు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను అలాగే రాష్ట్రం కోసం ఆయన పడుతున్న తపనను గ్రహించి జగన్మోహన్ రెడ్డి పార్టీలో ప్రయాణం చేయాలన్న ఉద్దేశంతో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అభిమానాన్ని పొందాలని ఇటీవల సంజీవయ్య చేతుల మీదుగా పార్టీ కండువాను ధరించి పార్టీలో చేరడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ఎంతో కృషి చేస్తున్న జిలాని భాష ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన కోరుకున్నారు. ఒక సామాన్య కార్యకర్త పిలుపును గుర్తుపెట్టుకుని తన గృహప్రవేశ శుభ సందర్భానికి విచ్చేసిన శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు. వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ చదలవాడ కుమార్. శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్ధయ్య. వైసిపి యువ నాయకులు గంధవల్లి భరత్. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కటకం జయరామయ్య. ఒదిలి వైసిపి మండల అధ్యక్షుడు పాతది హరినాథ్ రెడ్డి. పాటు నాయుడుపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టాలిచ్చారు - సాగుభూములు చూపడం మరిచారు.




## పట్టాలిచ్చి సాగు భూములు చూపని ఓజలి తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం నేతల డిమాండ్.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట పట్టణంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఓజిలి మండలం భువనగిరి పాలెం గ్రామానికి చెందిన పేదలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ 2019 లో ఎస్సీ ఎస్టీ బీసీలకు 15 మందికి డి ఫారం పట్టాలి ఇచ్చినప్పటికీ, నేటికీ వారికి సాగు భూములు చూపించకపోవడం రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శమని విమర్శించారు. అంతేకాకుండా 17 మంది కి గ్రామంలో పేదలు సాగు చేసుకుంటున్న భూములకు అదే గ్రామంలో రెవెన్యూ లో పనిచేస్తున్న ఒక ఉద్యోగి అదే సామాజిక వర్గానికి చెందినవారికి బినామీ పేర్లతో పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. స్పందనకు అర్జీ పెడితే పరిష్కారం అయినట్టుగా ఎండార్స్మెంట్ పంపించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా భూస్వాములకు భూములు పంచేందుకు అధికారులుగా ఉన్నారు తప్ప పేదల పక్షాన లేరని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఓజిలి మండలంలో ప్రతి గ్రామంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని ఆయన తెలుపుతూ ఇదే గ్రామంలో వాగు పోరంబోకు భూములు వందల ఎకరాలు భూస్వాముల చేతిలో ఉన్నా రెవెన్యూ అధికారులు నిద్రావస్థలో ఉండడం తగదని ఆయన హితవు పలికారు. సిపిఎం నేతలు చాపల వెంకటేశ్వర్లు శివకవి ముకుందాలు మాట్లాడుతూ డివిజన్లో రెవెన్యూ అధికారులు దళారుల ద్వారా ప్రతి పనికి ఒక రేటు గట్టి మామూళ్ల మత్తులో జోగుతున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం విడనాడకపోతే తాసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పోరాటాలకు సిపిఎం పార్టీ సిద్ధమవుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నేత చంద్రకళ, సిఐటియు నాయకురాలు శ్యామలమ్మ, గ్రామస్తులు సుబ్బయ్య, సురేష్ భవాని, రవి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 24న ఆల్ ఇండియా ఓపెన్ చెస్ పోటీలు.

**నెల్లూరు స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** రాష్ట్ర చెస్ అసోసియేషన్, డాట్స్ లింక్ అఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదిన స్థానిక రంగనాయకుల పేటలోని ఆర్య వైశ్యా బులియను మర్చంట్ పాన్ బ్రోకర్స్ కళ్యాణ మండపం,నందు ఆదివారం ఉదయం 10గంటలకు ఏ.పి.సి.ఏ. సెక్రెటరీ కప్, ఆల్ ఇండియా ఓపెన్ చెస్ క్రీడా పోటీలు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై. సుమన్ నేడు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలల్లో గెలుపొందిన క్రీడాకారులకు రూ.2,00,000/- (రెండు లక్ష రూపాయల) ప్రోత్సాహక నగదు బహుమతితో, పాటు, జ్ఞాపికలు, పతకాలు, ప్రశంసపత్రాలతో బహుకరించడమే కాకుండా వివిధ వయోవిభాగాల నందు మంచి ప్రతిభ చూపిన జూనియర్స్ కూడా ప్రోత్సాహక బహుమతులతో సత్కరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులకు,తల్లిదండ్రులకు ఉచిత బోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.పై పోటీలకు దేశవ్యాప్తంగా 200మంది అగ్రశేణి క్రీడాకారులతో పాటు ఫీడే(ప్రపంచ చదరంగం సమాఖ్య) టైటిల్ క్రీడాకారులైన ఇంటేర్నేషనల్ మాస్టర్స్, ఫీడే మాస్టర్స్, ఉమెన్ ఫీడే మాస్టర్స్ కూడా తమ పేర్లును నమోదు చేసుకొని ఈ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.ఆసక్తిగల క్రీడాకారులు తమ పేర్లు నమోదు కోరకు, మరిన్ని వివరాలకు కోరకు టోర్ని నిర్వహకులు,రామ్ లక్ష్మణ్ - 9652152055, 8341147514 ఫోను నెంబరు నందు సంప్రదించాలన్నారు.

# సొంత నిధులతో రోడ్డుకు మహర్దశ..

### ఎమ్మెల్యేమేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో..

### మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి..



**సంగం.మేజర్ న్యూస్.** ముంబై రోడ్డు నుండి సంగం ఊర్లోకి వెళ్లే మధ్యలో రహదారి దెబ్బతిని వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ఆదేశాలతో, మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి సొంత నిధులతో ఆదివారం గ్రావిల్ తొలి రోడ్డును బాగు చేశారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఈ రహదారి మరమ్మత్తుల కు గురవుతుందని ఆ సమస్యను స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి, రహదారికి మరమ్మతులు చేయాలని తెలిపిన వెంటనే తన సొంత డబ్బులు వెచ్చించి రోడ్డుకు మరమ్మతులు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి ఎమ్మెల్యే మాకు ఉండడం అదృష్టమని తెలియజేశారు. అలాగే సంగం ప్రజలుస్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి, మండల వైసీపీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డికి ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి గా వైయస్ జగన్మోహన్ రెడ్డిని,స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్.ప్రసాద్ పాల్గొన్నారు.

# మృతురాల కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రసన్న.



**కోవూరు మేజర్ న్యూస్.** తుఫాను సమయంలో చెట్టు కూలి మృతి చెందిన షేక్ నూర్జహాన్ కుటుంబాన్ని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆర్థికంగా సహాయాన్ని అందజేశారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని 18 వార్డుకి చెందిన షేక్ నూర్జహాన్ తుఫాను సమయంలో చెట్టు కూలి మృతి చెందిన సంఘటన విధితమే. ఈ విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆ కుటుంబానికి శ్రీనివాసరెడ్డి ట్రస్ట్ ద్వారా రెండు లక్షల ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నాడు ఈ మొత్తాన్ని నెల్లూరులోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు బుచ్చినగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి 18వ అవార్డు కౌన్సిలర్ మోర్ల భరత్ జయంతి 15వ వార్డు కౌన్సిలర్ అనంతమ్మ, వైసీపీ నాయకులు భరత్ పాల్గొన్నారు

# గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లో ప్రజలు ఎమ్మెల్యే కి బ్రహ్మారథాన్ని పట్టారు.



**కావలి మేజర్ న్యూస్** :కావలి పట్టణంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని పదమూడో వార్డులో కావలి పట్టణంలో ఉన్న 40 వార్డుల వైసిపి ఇన్చార్జిలు అలాగే పట్టణ అధ్యక్షుని ఆధ్వర్యంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు మరియు వైసీపీ నాయకులు ఈతముక్కల బాలమురళి రెడ్డి, వేముల చెన్నకేశవ నాయుడు అతిరథ మహారధులు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నరు. కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి నాయకులు మరియు ప్రజలు కలిసి బ్రహ్మ రథాన్ని పట్టడం కావలి పట్టణంలో సంచలనంగా మారింది. కావలి పట్టణంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ప్రారంభోత్సవం నుండి భారీగా బాలసంచా కాలుస్తూ మహిళలు హారతులు పడుతూ పూల వర్షాన్ని కురిపిస్తూ కావలి పట్టణంలో ఒక పండుగ వాతావరణాన్ని నెలకొంది. ప్రజలకు ఈరీతిలో 13 వ వార్డులో జరగడం విశేషం. మంగళ వాయిద్యాలతో, కేరళ వాయిద్యాలతో పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి తన బలాన్ని నిరూపించుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంచలనంగా మారింది. కావలి పట్టణంలో మరే వార్డులో ఈవిధంగా కార్యక్రమాన్ని నిర్వహించలేదు. కావలి వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి వార్డు కావడంతో పట్టణంలో ఉన్న ప్రముఖ వైసిపి నాయకులు ఈ కార్యక్రమంలో భారీగా జనాన్ని సమకూర్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించడం జరిగింది. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి వేముల చెన్నకేశవ నాయుడు ,రజిని తదితరుల ఆధ్వర్యంలో గజమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎంఆర్పిఎస్ నూతన కమిటీ ఎంపిక



**గూడూరు రూరల్, మేజర్ న్యూస్** ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ ముందా పెంచలయ్య మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ ఎంపిక చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా గొల్లపల్లి సిసింద్రీ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పల్లిపాటి మస్తానయ్య మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గం చిలుకూరు మండల ఇంచార్జ్ మంద మల్లికార్జున తిరుపతి జిల్లా మాదిగ మహిళా నాయకురాలు మాసారం విజయలక్ష్మి మాదిగ తిరుపతి మహాజన సోషలిస్ట్ పార్టీ మహిళా విభాగం జిల్లా కన్వీనర్ చల్ల మనీషా వద్దెరశుభాకాంక్షలు తెలిపారు.

### పంచాయతీ ఈవో గా బాధ్యతల స్వీకరణ



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ ఈవోగా బి శ్రీనివాసులు రెడ్డి బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు ఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాసులు ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందిన విషయం తెలిసిందే కాగా పంచాయతీ పాలన కుంటు పడకుండా అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోకుండా ఉండేందుకు సర్పంచి ఎన్ సుజనా డిపిఓ దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి బి శ్రీనివాస్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు ఈ సందర్భంగా సర్పంచును శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో వింజమూరు కార్యదర్శిగా శక్తివంచన లేకుండా పనిచేసిన శ్రీనివాసరెడ్డి మరలా వింజమూరుకు ఇన్చార్జిగా రావడం సంతోష్దాయకమని తెలిపారు అనంతరం పంచాయతీ సిబ్బంది కార్యదర్శులు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన టిడిపి మహిళలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక మున్సిపల్ 18 వ వార్డులో వరలక్ష్మి గృహం ప్రమాదానికి గురై కాలిపోయిన విషయం అందరికీ తెలిసిందే అయితే తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు ఆదివారం వారి గృహానికి వెళ్లి వరలక్ష్మి కుటుంబ సభ్యులకి పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, ఆ కుటుంబాన్ని గతం వారం రోజులుగా అన్ని విధాల ఆదుకుంటున్నారు. సువర్ణ లక్ష్మి ఆధ్వర్యం మలిశెట్టి విజయలక్ష్మి, కుందుర్తి సునీత, కావేటి సుశీలమ్మ షేక్ హాసిని, లింగం రజిత, వరలక్ష్మి కుటుంబానికి ధైర్యం చెప్పి 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

# తన ఓటు వివాదంపై నాగబాబు క్లారిటీ.



**నెల్లూరు మేజర్ న్యూస్:**తన ఓటు వివాదంపై నాగబాబు వైసిపి చేస్తున్న విమర్శలపై జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు క్లారిటీ ఇచ్చారు.ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ నాకు ఏపీ, తెలంగాణలో ఓటు ఉందనేది అసత్యం. నాకు హైదరాబాదులో ఓటు హక్కు ఉంది. కానీ మొన్నటి ఎన్నికల్లో ఓటు వేయలేదు. మంగళగిరి కి ఆ ఓటు హక్కును మార్చాలని దరఖాస్తు చేశా. నాకు రాజకీయ పదవులపై ఆసక్తి లేదు. ఎంపీగా పోటీ చేస్తున్నాననేది అబద్ధపు ప్రచారం అని పేర్కొన్నారు.

# ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం



**గూడూరు, మేజర్ న్యూస్** జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని గూడూరు లోని పదవీ విరమణ ఉద్యోగుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మద్యాహ్నం డాక్టర్ సి ఆర్ రెడ్డి ప్రభుత్వ పెన్షనర్ల భవన్ నందు గల అయ్యల చంద్రమ్మ భాస్కరరావు ఫంక్షన్ హాల్ నందు సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ధర్మ స్వరూప్ నకార పోరాట పటిమ వల్లనే 1982 డిసెంబర్ 17వ తేదీన సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ వైవి చంద్ర చూడు సారధ్యంలోని ధర్మాసనం పెన్షన్ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగికి ఇచ్చే భిక్ష కాదని వారి హక్కు అని చారిత్రక తీర్పు ఇచ్చిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్లను తీసుకుంటూ ప్రతి డిసెంబర్ 17వ తేదీన జాతీయ ప్రభుత్వ ఉద్యోగుల పెన్ష నర్ల దినోత్సవం గా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. పాత పెన్షన్ల విధానానికి పాటుపడడమే డి ఎస్ నకారకి ఇచ్చే ఘన నివాళి అని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు తెలియజేశారు. ఈ సమావేశానికి సంఘ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా అధ్యక్ష వహించి పెన్షన్ల సమస్యల గురించి వివరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ సి జనార్దన్ రెడ్డి డాక్టర్ బ్రహ్మయ్యలు పెన్షనర్ల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు ప్రభుత్వ ఉద్యోగ పెన్షనర్లు మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్లమో ఇంజనీర్ల సంఘ గౌరవ అధ్యక్షుడు రిటైర్డ్ ఇంజనీర్ షేక్ రియాజ్ అహ్మద్ రిటైర్డ్ ఎంప్లాయిస్ సెక్రెటరీ ఎం మోహన్ గౌరవాధ్యక్షుడు జి సుబ్రమణ్యం సహ అధ్యక్షులు ఏ భాస్కరరావు కోశాధికారి ఎన్ వి కృష్ణయ్య ఉపాధ్యక్షులు బి డేవిడ్ జయకుమార్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ బి శ్రీనివాసులు కెనరా బ్యాంక్ మేనేజర్ బి గోపి తదితరులు పాల్గొన్నారు. 70 సంవత్సరములు నిండిన 19 మంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగస్తులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు మల్లాంలో అయ్యప్ప స్వామి 22వ జ్యోతి పూజ మహోత్సవం.

**హరిహర సుతుడు,ఆనంద చిత్తుడు అయ్యప్ప జ్యోతి మహోత్సవంలో పాల్గొని జయప్రదం చేయండి:దువ్వూరు శేషురెడ్డి.**

**చిట్టమూరు మేజర్ న్యూస్**హరిహర సుతుడు,ఆనంద చిత్తుడు,అయ్యప్ప స్వామి 22వ జ్యోతి పూజోత్సవాన్ని నేడు సోమవారం తిరుపతి జిల్లా, చిట్టమూరు మండలం, మల్లాంలోని వళ్ళీ,దేవసేనా సమేత స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు గురుస్వామి దువ్వూరు శేషురెడ్డి,అయ్యప్ప భక్త బృందం తెలిపారు.ఉదయం 6 గంటలకు గణపతి హెూమంతో ప్రారంభమయ్యే పూజోత్సవంలో 108 కళాశాలకు పూజ,18 రకాల అభిషేక ద్రవ్యాలతో నగర సంకీర్తన,స్వామి వారికి అభిషేకం,108 కళాశాలలోని ద్రవ్యాలతో కన్నెస్వాములతో అభిషేకం,ఉచ్చకాల పూజ, మంగళ హారతి,18 రకాల మహా ప్రసాదాలతో స్వామి వారికి నైవేద్యం అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం 6 గంటలకు మహా దీపారాధన,అఖండ జ్యోతులతో స్వామివారి గ్రామోత్సవం,రాత్రి 8 గంటలకు 18 రకాల పుష్పాలతో పుష్పాభిషేకం అనంతరం పడిపూజ, అత్తాళ్ పూజ, హరివరాసనం,తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామోత్సవంలో పాల్గొనున్న మహిళలకు,భక్తులకు ప్రమిదలు,నూనె,వత్తులను దేవస్థానం వద్ద ఇవ్వనున్నట్లు తెలిపారు.అయ్యప్పకు కళాశాలతో అభిషేకం చేసే కన్నె స్వాములు పేర్లను ముందుగా నమోదు చేసుకోవాలని కోరారు.అయ్యప్ప జ్యోతి పూజ మహోత్సవ కార్యక్రమంతో పాటు వళ్ళీ,దేవసేనా సమేత స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్కంద షష్టి మహోత్సవాన్ని పురస్కరించుకుని విశేష పూజాది కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపిన ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని, తీర్థ,ప్రసాదాల స్వీకరించాలని కోరారు.

# నల్లపరెడ్లే నా రాజకీయ జీవితానికి ఆదర్శం



**తెలంగాణ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**అపూర్వ స్వాగతం పలికిన కోట ప్రజలు**

**కోట, మేజర్ న్యూస్** నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రజా శ్రేయసే ధ్యేయంగా పనిచేసిన రాజకీయ దురంధరులు నల్లపరెడ్లే నా రాజకీయ జీవితానికి ఆదర్శమని తెలంగాణ జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. ముందుగా ఆదివారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి కోట ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. మహబూబ్నగర్ జిల్లా జడ్చల్ నియోజకవర్గం నుంచి జనంపల్లి అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనిరుద్ రెడ్డి నల్లపురెడ్డి కుటుంబీకుల్లో ఒకరైన నల్లపురెడ్డి గోపాల్ రెడ్డి కుమార్తె కుమారుడు, నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డికి మేనల్లుడు కావడంతో కోట పట్టణంతో అవినాభావ సంబంధాలు ఉండడంతో రాజకీయ ఓనమాలు నేర్చుకున్న నల్లపరెడ్ల కోటకు విచ్చేశారు. ఈ సందర్భంగా అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ నేను చిన్నతనంలో వేసవి సెలవుల్లో మా తల్లిదండ్రులతో కోటకు వచ్చి సరదాగా గడిపే వాడినని అన్నారు. నా చిన్నతనంలోనే మా తాతగారు స్వర్గీయ నల్లపురెడ్డి గోపాల్ రెడ్డి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి నల్లపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయంగా ఎదిగానన్నారు. కోట ప్రజలు నాపై చూపించిన అభిమానానికి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.కోట ప్రజలకు సహాయం చేయడానికి నా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సందీప్ రెడ్డి ,దుష్యంత్ రెడ్డి, నల్లపరెడ్డి జగదీష్ కుమార్ రెడ్డి , నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ,ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి, కోట ,వాకాడు, చిట్టమూరు మండలాల నల్లపరెడ్ల అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# గడ్డివామి దగ్ధం



**విడవలూరు మేజర్ న్యూస్.**మండల కేంద్రమైన విడవలూరు లోని కాపు వీధికి చెందిన కృష్ణయ్య కు చెందిన గడ్డివామి ఆదివారం వేకున దగ్ధమైంది. బాధితుల కథనం మేరకు తనకు చెందిన దాదాపు 30 ఎకరాల గడ్డివామికి ఆగంతకులు నిప్పు పెట్టినట్లు వాపోయారు మంటలు ఎగసి పడటంతో స్థానికులు ఆర్పేందుకు ప్రయత్నం చేసి విఫలమయ్యారు దీంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేయడంతో వారు సంఘటన స్థలానికి. వచ్చి మంటలను అదుపు చేశారు

# ఘనంగా శ్రీవారి కళ్యాణోత్సవం.



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. తదుపరి స్వామి అమ్మవార్ల కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# గేదెను ఢీ కొట్టి రోడ్డుపై పడిపోయారు.

**ఒకరికి తీవ్ర గాయాలు,**

**మరో ఇద్దరికి స్వల్ప గాయాలు.**



**ముత్తుకూరు, డిసెంబర్ 17( మేజర్ న్యూస్)** ముత్తుకూరు నెల్లూరు రోడ్డు మార్గంలో ఆదివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణం చేస్తుండగా మార్గమధ్యంలో గేదె అడ్డు రావడంతో ఆ గేదెను ఢీ కొట్టి ముగ్గురు వ్యక్తులు రోడ్డుపై పడిపోగా ఒకరికి తీవ్ర గాయాలు మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయినా సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో రమేష్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన కాయం తగిలి తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. గేదెను ఢీకొట్టే సమయంలో ఈ ముగ్గురు వ్యక్తులు మద్యం మత్తులో ఉన్నారు. తీవ్రంగా గాయపడిన రమేష్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తుంది.

# రాష్ట్రంలో అంగన్వాడీలను పట్టించుకునే వారు కరువయ్యారు...

**రాష్ట్రంలో ప్రజలకు తమ బాధలు వ్యక్తపరిచే స్వేచ్ఛ లేకపోవడం శోచనీయం...**

**పంచభూతాలు దోచుకునే వైసీపీ నాయకులు ఎలాగైనా బతుకుతారు...**

**కార్మికులు జీతాలతోనే బతకగలరు....**

**- షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు నగరంలోని నారాయణ మెడికల్ కాలేజీ నందు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ..అంగన్వాడీలు రోడ్ల మీదకు వచ్చి పోరాటాలు చేస్తుంటే పట్టించుకునే నాథులు కరువయ్యారని, శాంతియుతంగా నిరసన చేస్తున్న వారి పై లాఠీ ఛార్జీలు చేయడం హౌజ్ అరెస్ట్ లు చేయడం కేసులు పెట్టడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు తమ బాధలు వ్యక్తపరిచే స్వేచ్ఛ కూడా లేకపోవడం శోచనీయమని అన్నారు. అందరికీ అన్న, మామ, మహిళల పక్షపాతి అని చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీ లతో చర్చించి వారికి మార్గం చూపలేకపోవడం దారుణమని అన్నారు. టీడీపీ హయాంలో 4200 ఉన్న అంగన్వాడీ వర్కర్ ల జీతాన్ని 10500 చేసిన ఘనత చంద్రబాబు ది అని, అప్పటికి ఇప్పటికీ బడ్జెట్ పెరిగినా జగన్ మోహన్ రెడ్డి కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచారని అన్నారు.

పంచభూతాలను దోచుకునే వైసీపీ నాయకులు నాయకులు ఎలాగైనా బతుకుతారని, కార్మికులు కేవలం జీతాలతోనే బతకాలని వారిని ఆదుకోవాలని హితవు పలికారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్ర రాష్ట్రంలో పెట్రోల్ డీజల్ ధరలు అధికంగా ఉన్నాయని ఆంధ్ర లో ఉన్నందుకు ప్రజలు ఏమైనా పెనాల్టీ కట్టాల అని ప్రశ్నించారు.అంగన్వాడీ కార్యకర్త హనుమాయమ్మ ను వైసీపీ నాయకులు దారుణంగా హత్య చేశారని పోయె కాలం దగ్గర పడితే ఇలాంటి పాపలే చేస్తారని అన్నారు. వైసీపీ నాయకులకు పోయె కాలం దగ్గర పడిందని, చివరి రోజుల్లో ప్రజలకు సేవ చేసి, పుణ్య కార్యాలు చేసి పుణ్యం మూట కట్టుకోవాలని అన్నారు. అంగన్వాడీల డిమాండ్ లను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ లకు టీడీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# సోమిరెడ్డి సత్యాగ్రహానికి మద్దతుగా నెలవల సుబ్రహ్మణ్యం.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం లోని వరదయ్యపాలెం పంచాయతీలో జరుగుతున్న వేల కోట్ల అక్రమమైన మైనింగ్ దోపిడీకి నిరసనగా సోమిరెడ్డి సత్యాగ్రహం నిర్వహిస్తున్నారు. ఈ సత్యాగ్రహ కార్యక్రమానికి సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆదివారం హాజరై మాజీ మంత్రివర్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి మద్దతు తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్ మొదలగు వివిధ రంగాల ద్వారా లక్షలాది కోట్ల రూపాయలను అక్రమంగా ఆర్జిస్తున్న జగన్మోహన్ రెడ్డి కన్ను సన్నుల్లోని ఇక్కడ కూడా మైనింగ్ మాఫియా పెట్రేగి పోతున్నదని, అక్రమ మైనింగ్ ను అరికట్టాల్సిన అధికారులు తమకు పట్టనట్లు నిద్రపోతున్నారని విమర్శిస్తూ అక్రమ మైనింగ్ ను అరికట్టే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తున్న అరాచక పాలనను, అక్రమాలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని, రాబోయే ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి తగురీతిలో బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. సోమిరెడ్డి సత్యాగ్రహానికి సంఘీభావం తెలిపిన కార్యక్రమంలో నెలవల సుబ్రహ్మణ్యం తో పాటు మాజీ జెడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు అవధానం సుధీర్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు పెళ్ళకూరు గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# యువగళం పాదయాత్ర ముగింపు సభకు భారీగా తరలి రావాలి - మాలేపాటి.



**కావలి మేజన్ న్యూస్ :** ఆదివారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశమై డిసెంబర్ 20వ తేదీన జరిగే యువగళం పాదయాత్ర ముగింపు సభ కార్యక్రమానికి భారీగా కావలి నుండి తరలి వెళ్లేందుకు ఏర్పాట్లపై చర్చించారు.కావలి నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు బయలుదేరేందుకు సిద్ధంగా ఉన్నారని, వారికి కావలసిన ఏర్పాట్లపై తగు సూచనలు సలహాలు చేశారు. నియోజకవర్గంలోని కావలి పట్టణం, కావలి రూరల్, అల్లూరు, బోగోలు, దగదర్తి మండలాల నుండి శ్రేణులు వచ్చేందుకు తగు కార్యాచరణను రూపొందించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభకు తరలి వచ్చేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, వారికి అవసరమైన వసతులను దృష్టిలో కార్యక్రమాన్ని విజయవంతం చేయదుకు అన్ని విధాలగాఏర్పాట్లు సిద్ధ పరుస్తున్నారు.

## సోమవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్.



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** సోమవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్.. .ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెల్లూరు రూరల్స్ డివిజన్ ఏ. జయకృష్ణా రెడ్డి నెల్లూరు రూరల్స్ డివిజన్ విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక విద్యుత్ అదాలత్ నేడు అనగా 18వ తేదీ సోమవారం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నెల్లూరు విద్యుత్ భవన్ లోని స్కాడా కార్యాలయం నందు కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రసెల్ ఫోరం (సి.జి.ఆర్.ఎఫ్) వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని నెల్లూరు రూరల్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. జయకృష్ణా రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.ఈ అదాలత్ లో సి.జి.ఆర్.ఎఫ్. చైర్ పర్సన్ వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి గారు , ఆర్థిక సభ్యులు కె. రామ మోహన్ రావు, సాంకేతిక సభ్యులు యస్.యల్. అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు జి.ఈశ్వరమ్మ, డిస్కం అధికారులు మరియు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ పాల్గొంటారని తెలిపారు. వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపై వ్రాత పూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుని మర్యాద పూర్వకంగా కలిసిన కావలి ఇంఛార్జి.....అళహరి సుధాకర్



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా సమీక్షా సమావేశాలకు నెల్లూరు విచ్చేసిన జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుని ఈ రోజు ముఖ్య నాయకుల సమావేశంలో భాగంగా కావలి నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్ కలిసి వారిని శాలువాతో సత్కరించి బుద్దుడి విగ్రహము ఇచ్చి సత్కరించడం జరిగింది. అదే క్రమములో కాన్ఫ్లిక్ట్ మానేజ్ మెంట్ హెడ్ వేములపాటి అజయ్ కుమార్, ఆస్ట్రేలియా నాయకులు శశిని కూడా శాలువాతో సత్కరించడము జరిగింది. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నాగబాబు గారి సమక్షములో ఈ నెల 16, 17 వ తేదీలలో ఉమ్మడి నెల్లూరు జిల్లా నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగింది అని ఈ కార్యక్రమాన్ని అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగా ఈరోజు ముఖ్య నాయకులతో జరిగిన అంతర్గత సమావేశంలో కావలి నియోజకవర్గం కావలి నియోజకవర్గం నుండి ఇన్చార్జిగా ఆ మీటింగ్ లో పాల్గొని నాగబాబు గారిని అజయ్ కుమార్‌ని శశిని శాలువాతో సన్మానించి కావలి నియోజకవర్గం లో త్వరలో నూతన పార్టీ కార్యాలయము ఓపెనింగ్ కు తప్పక రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా కావలి లో తదుపరి కార్యాచరణ గురించి క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా లోని ముఖ్య నాయకులు నియోజకవర్గం వారీగా పాల్గొనడం జరిగింది.